# అప్పా జంక్షన్‌కు ఆదరణ!



మాదాపూర్, గచ్చిబౌలిలో స్థలాల ధరలు ఆకాశాన్నంటాయి. మొదటి విడత ఔటర్ రింగ్‌రోడ్డు రాకతో బండ్లగూడ, కిస్మత్‌పూర్ లాంటి ప్రాంతాల్లోని స్థలాలకు, ఫ్లాట్లకు గిరాకీ పెరుగుతుంది. అప్పా జంక్షన్ నుంచి చేవెళ్ల వరకూ సుమారు 70 కళాశాలలున్నాయి. ఇంజినీరింగ్, వైద్య, మేనేజ్‌మెంట్ మొదలైనవి ఉన్నాయి. ఇందులో చదివే విద్యార్థులు గంటల తరబడి ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఇక నుంచి రాకపోకల కోసం ఇబ్బందులు ఉండకపోవచ్చు. బండ్లగూడ, కిస్మత్‌పురా, హైదర్షాకోట్, పీరంచెరువు లాంటి ప్రాంతాల్నుంచి గచ్చిబౌలి వెళ్లటం సులువైంది కాబట్టి.. ఇంటి అద్దెలు కూడా భవిష్యత్తులో పెరగటానికి అవకాశం ఉంది.

- ఇంద్రసేనారెడ్డి, ఎండీ, గిరిధారి కన్‌స్ట్రక్షన్స్